మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 198 | శుక్రవారం 20 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-



2 లో

## సోషల్ మీడియాపై నిఘా

**: శిఖా గోయల్**

ఇకపై సోషల్ మీడియా పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పూర్తి నిఘా ఉంటుందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ ప్రకటించారు. నేడు చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్లోడ్ చేసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్న పలువురిని నేడు సైబర్ సెక్యూరిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. క్రైమ్ పోలీస్ తో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్లో చైల్డ్ పోర్న్ వీడియోలు అప్లోడ్ చేస్తున్న కరీంనగర్, జగిత్యాల, వరంగల్, హైదరాబాద్ కు చెందిన 15 మందిని అరెస్ట్ చేసినట్టు శిఖా గోయల్ తెలిపారు.

## స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం..

**ప్రయాణికుల్లో ఆందోళన**



2 లో



# బనకచర్లపై రాజీపడేది లేదు

**•జలవనరుల వివాదంలో ఏపీ దూకుడు.. కేంద్రం తక్షణ జోక్యం చేయాలి • GWDT-1980 ఉల్లంఘనలపై కేంద్రం స్పందించాలి • 1500 టీఎంసీల నీటి వినియోగానికి వెంటనే NOC ఇవ్వండి • బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఆమోదం కాదు.. కేంద్రం తేల్చివేయాలి • పోలవరం మాదిరిగా మరోసారి జలాల దోపిడీకి ఏపీ యత్నం • ఏపీ నిరభ్యంతర పత్రం అడుగుతుంది.. తెలంగాణ ప్రాజెక్టులకు మాత్రం ఆలస్యం ఎందుకు?• బనకచర్ల డీపీఆర్ ఇప్పటికీ కేంద్రానికి అందలేదా? - సీఎం ప్రశ్న • ఇక్కడ రాజకీయం కాదు.. తెలంగాణ ప్రయోజన భద్రతే ముఖ్యము •పునర్విభజన చట్టం ఉల్లంఘిస్తే మౌనంగా ఉండం - అవసరమైతే సుప్రీంకోర్టు దాకా వెళ్తాం**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు ప్రీ - ఫీజిబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ -1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం %-% 2014 లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఫిర్యాదు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఢిల్లీలో శ్రమశక్తి భవన్‌లో కేంద్రమంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. బనకచర్లపై అభ్యంతరాలతో పాటు నీటి వాటాలకు సంబంధించి అనేక అంశాలను కేంద్ర మంత్రికి వివరించారు.

బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయి. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోంది. జీడబ్ల్యూడీటీ - 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలి. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోంది.

2 లో



2 లో

## ఇంగ్లీషులో మాట్లాడే వారు సిగ్గుపడే రోజులొస్తాయి..

**- అమిత్ షా**

దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భాషలపై వివాదాలు ఉత్పన్నమవుతోన్న వేళ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన ఢిల్లీ లో ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేడు ఇంగ్లీషు లో మాట్లాడేవారు త్వరలోనే సిగ్గుపడే రోజులు వస్తాయని కామెంట్ చేశారు. స్థానిక భాషలకు కేంద్ర బిందువు భారతదేశమని, విదేశీ భాషల కంటే వాటికే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భాషలపై వివాదాలు ఉత్పన్నమవుతోన్న వేళ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు.

## అకౌంట్లలో రైతు భరోసా డబ్బులు జమ

తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 4 ఎకరాలకు మించి ఉన్న రైతులకు రైతు భరోసా సాయం విడుదల చేసింది. గురువారం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది.



2 లో

## బట్ట కాల్చి మీద వేస్తున్నారు..

**•కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం లేదు - నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా •ప్రాజెక్టు నిర్మాణం వేరు -అవినీతి వేరు •ఉద్యమంలో రక్తం చిందించాం.. ప్రాజెక్టుల నిర్మాణంపై విమర్శలు దారుణం •కాళేశ్వరం అవినీతిపై విచారణ వేగవంతం చేయాలి.. లేకపోతే సీబీఐకి అప్పగించండి : ఈటల డిమాండ్**



2 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం కరెక్ట్ కాదు.. కేబినెట్ ఆమోదానికి సంబంధించిన ఆధారాలు అన్నీ ఇస్తామని అన్నారు.

## దమ్ముంటే రాజీనామా చేసి మళ్ళీ గెలవండి

**● కనుబొమ్మలేని నేత చంద్రబాబుని, కేసీఆర్‌ని వెన్నుపోటు పొడిచాడు ● తూర్పులో నేను ఉంటే ఇంకొకరు అవసరం లేదు ● కొండ సుస్మిత పటేల్ పరకాలలో రాజకీయ అరంగేట్రానికి సిద్ధం ● రేవంత్, రాహుల్, సోనియా గాంధీ నా వెంట ఉండగా కొండా సురేఖ మంత్రి పదవికి ఎలాంటి ప్రమాదం లేదు -కొండా మురళి**



2 లో


వరంగల్ లోని పోచమ్మ మైదానం కూడలిలో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తర్వాత మాట్లాడిన కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేశారు.

## అనవసరంగా గొడవలు వద్దు..

**సీఎం రేవంత్ వ్యాఖ్యలకు చంద్రబాబు కౌంటర్**

**•గోదావరిలో పుష్కలంగా నీళ్లు.. ఏపీ, తెలంగాణ రెండూ వాడుకోవచ్చు • కాళేశ్వరం విషయంలో నేను ఎప్పుడూ అడ్డుకాలేదు" : ఏపీ సీఎం స్పష్టం •సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకు? •ప్రజా ప్రయోజనాలపై రాజకీయాలు చేయను" -టీడీపీ అధినేత ఆసక్తికర వ్యాఖ్యలు**


బనకచర్ల ప్రాజెక్టు పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గోదావరిలో పుష్పలంగా నీళ్లు ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రెండూ వాడుకోవచ్చు. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువున్నాయి.





2 లో

## నేటి మాట

"మనుషులను చంపగలరేమో.. కానీ వారి ఆదర్శాలను చంపలేరు"



- భగత్ సింగ్



2 లో

## బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. 'బేసిన్ల'మీద లేదు..

**రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు**

**•ముఖ్యమంత్రికి బేసిక్ నాలెడ్జ్ కూడా లేదని ఆరోపణ • పీపీటీ చూపించి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు •బనకచర్ల ఏ బేసిన్‌లో ఉందో కూడా తెలియకుండా సీఎం ఎలా ఉంటారు? •బూతులు మాట్లాడినంత సులువు కాదు బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం • చిల్లర రాజకీయాలతో రాష్ట్ర పరువు తీశారు • దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో కూడా తెలియని సీఎం చెప్పుకోవడం దురదృష్టకరం: హరీశ్ రావు విమర్శ •బీఆర్ఎస్ పార్టీ బనకచర్లకు వ్యతిరేకంగా పూర్తి సహకారం అందించేందుకు సిద్ధం**

## కేసీఆర్ పదేండ్లు బొమ్మ ఇండ్లు చూపించి ఓట్లు వేయించుకుండు

**: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

కేసీఆర్ వాసాలమర్రి ప్రజలను మోసం చేశారని ఫైర్ అయ్యారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మ ఇండ్లు చూపించుకుని ఓట్లు వేయించుకున్నారని మండిపడ్డారు. జూన్ 19న యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో 205 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఒక్క వారంలోనే వాసాలమర్రిని బాగు చేస్తున్నామని చెప్పారు. ఆగం చేసిన వాసాలమర్రిని అభివృ ద్ధి చేసి, చూపిస్తామన్నారు



2 లో

# ఇంగ్లీషులో మాట్లాడే వారు సిగ్గుపడే రోజులొస్తాయి.. అమిత్ షా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భాషలపై వివాదాలు ఉత్పన్నమవుతోన్న వేళ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన ఢిల్లీ లో ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేడు ఇంగ్లీష లో మాట్లాడేవారు త్వరలోనే సిగ్గుపడే రోజులు వస్తాయని కామెంట్ చేశారు. స్థానిక భాషలకు కేంద్ర బిందువు భారతదేశమని, విదేశీ భాషల కంటే వాటికే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ భాషలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ఆభరణాలను అని తాను విశ్వసిస్తానని తెలిపారు. మాతృభాషను మాట్లాడని వారు ఎప్పటికీ పరిపూర్ణమైన భారతీయులు కాలేరని వ్యాఖ్యనించారు. దేశ వ్యాప్తంగా భారతదేశ భాషా వారసత్వాన్ని తిరిగి సొంతం చేసుకునేందుకు అందురూ కలిసికట్టుగా ప్రయత్నం చేయాలని సూచించారు. మన దేశం, మన సంస్కృతి, మన చరిత్ర, మన ఆధ్యాత్మికతను అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాష సరితూగదని అమిత్ షా అన్నారు.

# స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం.. ప్రయాణికుల్లో ఆందోళన

గురువారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరిన స్పైస్ జెట్ విమానం లో ప్రయాణికులకు కలవరాన్ని కలిగించే సంఘటన చోటుచేసుకుంది. విమానం తిరుపతి దిశగా ప్రయాణిస్తుండగా, ఆకాశంలో ప్రయాణిస్తున్న సమయంలో పైలట్ సాంకేతిక లోపాన్ని గుర్తించడంతో అప్రమత్తమయ్యారు. ఎటువంటి ప్రమాదం జరగకమునుపే, విమానాన్ని వెంటనే తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్లారు.

ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. వారు తమ గమ్యస్థానమైన తిరుపతికి చేరుకుంటున్నామని భావించిన సమయంలో విమానం మళ్లీ షమ్షాబాద్‌కు తిరిగిరావడంతో విస్మయం వ్యక్తం చేశారు. అంతేకాక, ప్రయాణంలో ఏర్పడిన అంతరాయం వల్ల ప్రయాణికులలో అసహనం కూడా పెరిగింది. విమానయాన సంస్థ అధికారులపై తమ అసంతృప్తిని తెలియజేస్తూ, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు.

సాంకేతిక లోపం స్పష్టంగా ఏమిటో ఇప్పటివరకు అధికారులు వెల్లడించకపోయినా, ప్రమాదాన్ని తప్పించిన పైలట్‌కు కొంతమంది ప్రయాణికులు కృతజ్ఞతలు కూడా తెలియజేశారు. కాగా, ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఫ్లైట్‌ను తిరిగి రప్పించడం సంస్థ తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యగా అధికారులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణికులకు మరో విమానం ఏర్పాటు చేసేందుకు స్పైస్ జెట్ యాజమాన్యం ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.

# ఇకపై సోషల్ మీడియాపై నిఘా

మొదటి పేజీ తరువాయి

: శిఖా గోయల్



ఈ నిందితులకు మరో 34 కేసుల్లో సంబంధం ఉందని, వీరంతా 19 నుంచి 50 ఏళ్ల లోపు వారేనని.. కొంతమంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలో సోషల్ మీడియాపై సైబర్ సెక్యూరిటీ పూర్తి దృష్టి పెడుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీ శిఖా గోయల్ హెచ్చరించారు.

# అకౌంట్లలో రైతు భరోసా డబ్బులు జమ

తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 4 ఎకరాలకు మించి ఉన్న రైతులకు రైతు భరోసా సాయం విడుదల చేసింది. గురువారం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఈ మేరకు రూ. 1189.43 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని 4,43,167 మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# బట్ట కాల్చి మీద వేస్తున్నారు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం కరెక్ట్ కాదు.. కేబినెట్ ఆమోదానికి సంబంధించిన ఆధారాలు అన్నీ ఇస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి బట్టకాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ప్రతీ కేబినెట్ సమావేశంలో.. మంత్రులు తీసుకున్న నిర్ణయాలపై చర్చ చేసేవారని గుర్తుచేశారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం కట్టారని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కేబినెట్ లో చర్చించకుండా ఏ నిర్ణయం తీసుకోలేదని, ఒక వేళ నిర్ణయం తీసుకున్న కేబినెట్ ఆమోదం తీసుకుంటారని.. తాను బీజేపీ ఎంపీగా కాకుండా నాటి మంత్రిగా చెబుతున్నానని ఎంపీ ఈటల స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మించాలి.. కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు.



'తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగింది. నేను జైళ్లకు పోయాను. నా రక్తం చిందించా. పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా?. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మించతలపెట్టారు. కానీ పూర్తి చేయలేదు' అని ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తిచేయాలి. అవినీతి నిగ్గు తేల్చాలి. లేకపోతే విచారణను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

# సొంత పార్టీ నేతలనే టార్గెట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి..

మొదటి పేజీ తరువాయి

కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. కొండ మురళి పార్టీ మారితే పదవికి రాజీనామా చేసి మారిండు అని పేర్కొన్నాడు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి తర్వాత మంత్రిగా ఉన్న కొండా సురేఖ కూడా పదవికి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిందన్నారు. నాలాగా దమ్ము, ధైర్యం ఉంటే పార్టీ మారి కాంగ్రెస్ లో చేరిన వాళ్లు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు పోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యలను పరోక్షంగా విమర్శించారు కొండ మురళి.

ఇక, టీడీపీ నుంచి వచ్చిన కనుబొమ్మలు లేని నాయకుడు ఆ రోజు చంద్రబాబుని, ఈరోజు కేసీఆర్, కేటీఆర్లను వెన్నుపోటు పొడిచిండు.. రేవంత్ అన్న ఆయనతో జాగ్రత్తగా ఉండండి అని పరోక్షంగా కడియం శ్రీహరి పేరుని కొండ మురళి ప్రస్తావించారు. అలాగే, ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి కుటుంబాన్ని కొడితే కుక్కను కొట్టినట్టే అని వదిలేస్తున్నాను.. బీసీ నాయకుడిని అయినందుకే తనపై కక్ష కట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పులో కొండ మురళి ఉన్నంత వరకు రెండో నాయకుడు ఎవరూ ఉండరని తేల్చి చెప్పారు. ఇక, పరకాలలో 75 ఏళ్ల ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు.. ఈ ఒక్కసారి నాకు ఛాన్స్ ఇవ్వు, వచ్చే సారి మీకు వదిలేస్తారా అన్నాడు.. అయితే, పరకాల నియోజక వర్గంలో కొండ సుస్మిత పటేల్ రంగ ప్రవేశం చేయనుంది.. మా కార్యకర్తలకు ఇక నుంచి కొండ సుస్మిత పటేల్ అందుబాటులో ఉంటుంది అన్నారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం ఎవరు కూడా అధైర్య పడొద్దు అని సూచించారు. కొండా సురేఖ మంత్రి పదవి పోతదని కొందరు ప్రచారం చేస్తున్నారు.. కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదని తన వెంట రేవంతన్న, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వెల్లడించారు.

# మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలే..



స్కూల్స్ స్టార్ట్ అయినా సందర్భంగా స్టూడెంట్స్ సేఫ్టీ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ విధమైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జాయింట్ సీపీ, వారి సిబ్బందికి నా అభినందనలు.. పాఠశాలలు స్టార్ట్ అయినప్పుడు సేఫ్టీ సమస్యలు వస్తాయి.. వాటిని దృష్టిలో పెట్టుకుని అవగాహనా కలిగిస్తున్నాం.. పిల్లలు జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల 3 ఏళ్లలో 8 మంది మరణించారు అని పేర్కొన్నారు. విద్యార్థులు స్కూల్ బస్సులోనే ప్రయాణం చేస్తుంటారు, కాబట్టి ప్రతి పాఠశాలలో బస్సుల యొక్క సేఫ్టీ మెజర్స్ పాటించాలని తెలిపారు. పిల్లలకి ఎలాంటి సమస్య వచ్చిన యాజమాన్యందే బాధ్యత అన్నారు. సేఫ్టీ స్టాండర్డ్స్, కెమెరాస్, మెయింటెనెన్స్ ఎప్పుడూ ఉండేలాగా చూసుకోవాలన్నారు. ఎక్కేటప్పుడు దిగేటప్పుడు పరిసర ప్రాంతాలు గమనించాలి.. అక్కడే యాక్సిడెంట్స్ ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని సీవీ ఆనంద్ వెల్లడించారు.

అయితే, ఒక్క విద్యార్థి చనిపోయిన పాఠశాలకి పెద్ద సమస్యగా మారుతుంది అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ప్రతి ఒక్క పాఠశాల పరిసరాలలో సీసీ కెమెరాస్ ఉండేలాగా చూసుకోవాలని సూచించారు. పిల్లలు స్కూల్స్ కి ఓవర్ లోడెడ్ ఆటోలల్లో కూడా వెళ్తున్నారు.. అలా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగి.. మరణాలు సంభవించే అవకాశం కూడా ఉంటుంది.. తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఆటోలో డ్రైవర్ పిల్లలని ఎంత మందిని తీసుకువెళ్తున్నారో పేరెంట్స్ ఒకసారి గమనించాలని సూచించారు. స్కూల్ పరిసర ప్రాంతాలలో సైన్ బోర్డ్ ఉండేలాగా చూసుకోవాలి.. ఒకే ప్రాంతంలో ఎక్కువ స్కూల్స్ ఉన్న ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి.. అబిడ్స్, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతాలలో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. అలాంటి ప్రాంతాలలో ట్రాన్స్ పోర్టు, ట్రాఫిక్ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక టీమ్ ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిటీ పోలీసులో 3 వేల మంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మాత్రమే ఉన్నారు.. మొత్తం 650 జంక్షన్స్ ఉన్నాయి.. కాబట్టి, సిబ్బంది కొరత వల్ల అందులో 325 జంక్షన్స్ ను మాత్రమే డీఈవోనే చేయగలుగుతున్నామని సీపీ ఆనంద్ తెలిపారు.

ఇక, డ్రంకెన్ డ్రైవ్ లో స్కూల్ బస్సు డ్రైవర్ పట్టుబడిన ఘటనపై స్పందించిన హైదరాబాద్ సీవీ ఆనంద్.. బ్రీత్ ఎనలైజర్ పరికరాలను స్కూల్ మేనేజ్మెంట్లు దగ్గర ఉంచుకోవాలి అన్నారు. బస్సు డ్రైవర్ల పరిస్థితిని బట్టి అవసరమైతే వారికి బ్రీత్ ఎనలైజర్ టెస్టులు చేయాలన్నారు. నిన్న మిట్ట మధ్యాహ్నం తాగిన తర్వాత స్కూల్ బస్సును నడిపించాడు డ్రైవర్.. మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం.. స్కూల్స్ దగ్గర వైన్ షాపులు ఉంటే సమాచారం ఇవ్వండి.. అలాగే, పాఠశాలల దగ్గర పాన్ షాప్లలో మాదకద్రవ్యాలు అమ్ముతున్నట్లు సమాచారం వచ్చింది.. అలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేసీఆర్ పదేండ్లు బొమ్మ ఇండ్లు చూపించి ఓట్లు వేయించుకుండు: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


మొదటి పేజీ తరువాయి

పేదోడి సొంతింటి కల సాకారం చేస్తున్నం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మలు చూపించుకుని ఓట్లు వేయించుకున్నాడు తప్ప ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. మేం మాత్రం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నాం. ఇందిరమ్మ ప్రభుత్వమంటేనే పేదోడి ప్రభుత్వం. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. భూభారతి చట్టంతో భూములను కాపాడుతాం. ఆగస్టు లోపు భూసమస్యలు మొత్తం పరిష్కరిస్త తప్పును ఒప్పుగా.. ఒప్పును తప్పుగా చేసి పదేండ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన కేసీఆర్.. మళ్లీ ప్రజలకు నమ్మించి మోసం చేయడానికి కుట్ర చేస్తుందని పొంగులేటి అన్నారు.



కేసీఆర్ వాసాలమర్రిలో ఇక్కడి అవ్వతో అన్నం తిని దేశానికి రోల్ మోడల్ చేస్తామని మాట ఇచ్చి.. మిమ్మల్ని ఆగం చేసిండు. వాళ్లు ఆగం చేసి పోతే... మేం ఇందిరమ్మ ఇండ్ల మొదటి ప్రొసిడింగ్ ను అప్పట్లో కేసీఆర్ తో భోజనం చేసి హాస్పి టల్ పాలైన ఆగవ్వకు ఇస్తున్నం. కేసీఆర్ దత్తత తీసుకుంటే.. జీవితాలు మారుతాయని అనుకుండ్రు... మాయమాటలు చెప్పి నట్టేట ముంచిండు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# బ్యాగుల' మీద ఉన్న నాలెడ్జ్.. 'బేసిన్ల' మీద లేదు..



తెలంగాణ భవన్ లో మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. బ్యాగుల మీద నాలెడ్జి ఉన్న రేవంత్ రెడ్డికి బేసిన్ ల మీద లేదు అని ఆరోపించారు. ఈయనకు బేసిక్స్ తెలియదు.. బేసిన్స్ తెలియదు.. మన రాష్ట్ర పరువు పోయింది అని ఎద్దేవా చేశారు. అంతులేని అజ్ఞానంతో మాట్లాడుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, బనకచర్ల ఏ బేసిన్ లో ఉందని సీఎం అడుగుతున్నాడు.. అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోండి అని అంటే ఆయనకు అర్థం కావట్లేదు.. అఖిలపక్షం మీటింగ్ ను రాజకీయాలకు వేదికగా మార్చారు అని మండిపడ్డారు. దేవాదుల ప్రాజెక్టుల ఎక్కడ కట్టారా కూడా తెలియదు.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ ల గురించి తెలుసుకోవడం అనేది సీఎం తెలుసుకోవాలని సూచించారు. నల్లమల పులిబిడ్డ అని చెప్పే రేవంత్ రెడ్డికి.. అది ఆంధ్రనా, తెలంగాణ నా తెలియదు అని హరీశ్ రావు విమర్శించారు.

ఇక, నా ప్రెస్ మీట్ తర్వాతనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత తేదీలతో లేఖలు విడుదల చేస్తున్నారు అని హరీశ్ రావు పేర్కొన్నారు. నిన్న సీఎం మాట్లాడిన మాటలు బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే ఉందన్నారు. గోదావరి నుంచి 1000 టీఎంసీలు తీసుకోండి అని ఎలా చెబుతావు అని ప్రశ్నించారు. అసలు ముఖ్యమంత్రి సోయి ఉండి మాట్లాడుతున్నాడా.. బేసిక్ నాలెడ్జి కూడా లేకుండా మాట్లాడుతున్నావు అని మండిపడ్డారు. 2.10.2020లో కేంద్ర మంత్రికి కేసీఆర్ లేఖ రాశారు.. సముద్రంలో కలిసే 3000 టీఎంసీల నీళ్లలో 1950 టీఎంసీల నీళ్లు కావాలని ఆ లేఖ రాశారు అని తేల్చి చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో పుట్టినవ్ అని చెప్తావ్.. కృష్ణానది గురించి కూడా తెలియదు అని సీరియస్ అయ్యారు. సీఎంని ఉరి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా మాట్లాడినందుకు ఉరి తీసినా తప్పు లేదు.. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ వాళ్లు తెలంగాణలో ప్రాజెక్టులు కట్టక పోవడంతోనే ఈ పరిస్థితి వచ్చింది అన్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ముందు కేసీఆర్ పోరాటం చేశారు.. సెక్షన్ 3ని సాధించారు.. కేసీఆర్ జీవితం అంతా నీళ్ల కోసమే పోరాడారని హరీశ్ రావు తేల్చి చెప్పారు.

# బనకచర్లపై రాజీపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

ఏ నిబంధనలు పాటించకుండా వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలి. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టింది. చ%+ఔఙ% –1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసింది. పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోంది. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉంది.

జాతీయ ప్రాజెక్టు పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తే.. పోలవరం – బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చి ఇచ్చంపల్లి – నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధం. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలి. తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోం. అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తాం. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం." అని వివరించారు.

1500 టీఎంసీలపై వినియోగానికి అనుమతులు ఇవ్వండి..


తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని, ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని రేవంత్ రెడ్డి అన్నారు. "ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. పాలమూరు – రంగారెడ్డి, సమ్మక్క– సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలి. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలి." అని కోరారు.

తెలంగాణ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సమావేశం అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి చెప్పారని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని మంత్రి వివరించారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# అనవసరంగా గొడవలు వద్దు'..

## సీఎం రేవంత్ వ్యాఖ్యలకు చంద్రబాబు కౌంటర్

బనకచర్ల ప్రాజెక్టు పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గోదావరిలో పుష్పలంగా నీళ్లు ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రెండూ వాడుకోవచ్చు. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువున్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందామని చంద్రబాబు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తాను ఏనాడూ అడ్డుచెప్పలేదు. తెలంగాణ పై భాగంలో ఉన్నది. కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలి.. ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను.. అంతేకానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయను అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ




మోత్కూర్ 19జూన్ (క్రాంతి న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు ద్వారా వచ్చిన చెక్కులను మోత్కూర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మినర్సింహా రెడ్డి లబ్దిదారులు అన్నెపు జ్యోతికి 46000 రూపాయలు గల చెక్కును పంపిణీ చేశారు ఈ సందర్భంగా గుర్రం కవిత లక్ష్మినర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిషాల అనిల్,అన్నెపు నర్సింహా,పాలోజు శేఖరా చారి, రాంపాక పరుశరాములు,శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త పై అవగాహన



మోత్కూర్, 19జూన్ (క్రాంతి న్యూస్):100 రోజుల కార్యాచరణ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మోత్కూరు పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు లో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి సేకరించుటకు పుర: సిబ్బందికి మరియు పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ గారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు తడి పొడి మరియు హానికరమైన చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని మరియు మోత్కూరు పట్టణమును పరిశుభ్ర పట్టణముగ చేయుటకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ , సానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, RP లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంట్లో దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



చంద్రుగొండ, 19జూన్ (క్రాంతి న్యూస్):ఇంట్లో చోరీ చేసిన దొంగను అరెస్ట్ చేసినట్లు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. గురువారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను తెలియజేసారు, ఈ నెల 15వ తేదీన రావికంపాడు గ్రామానికి చెందిన పిన్నబోయిన వెంకటేశ్వర్లు తన భార్యను ఆరోగ్యం బాగో లేకపోవడంతో వైద్య చికిత్సలు కోసం ఇంటికి తాళం వేసి ఏలూరు తీసుకొని వెళ్ళాడు. వైద్యం చేయించుకోనీ ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటికి వచ్చిన అతనికి ఇంటి తాలం పగలగొట్టి ఉండటంతో వెంటనే ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న 10 తులాల బంగారం, 250 గ్రాముల వెండి, రూ 50 వేలు, కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఫిర్యాదు అందుకున్న ఎస్సై శివరామకృష్ణ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. అందులో భాగంగా గురువారం ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద బంగారం, వెండి, వస్తువులు, రూ 20,000 వేలు కనిపించాయి, తనని గట్టిగా విచారించగా రావికంపాడులో తానే దొంగతనం చేసినట్టు వొప్పుకోవడం జరిగిందని తెలిపారు. వెంటనే దొంగను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందన్నారు.

# పరికిపండ్ల సత్యనారాయణ స్మృతిలో వాలీబాల్ పోటీలు ప్రారంభించిన కోరుకంటి చందర్ కౌశిక్ హరి



రామగుండం, 19జూన్ (క్రాంతి న్యూస్): పరికిపండ్ల నరహరి ఐఏఎస్ తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా బసంత్ నగర్‌లో జూన్ 19న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మరియు కార్మిక సంఘాల నేత కౌశిక హరి ,మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషా గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. వారు యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొంటున్నాయి. క్రీడల ప్రోత్సాహం కోసం ఈ పోటీలు ఎంతో ఉన్నాయని నిర్వాహకులు తెలియజేశారు. పోటీలో పాల్గొంటున్న ప్రతి జట్టుకూ శుభాకాంక్షలు, ఈ విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములవ్వాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సి ఇ ఓ రమేశ్ బాబు , అడిషనల్ సి ఈ ఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎంతమంది ఫోన్లు ట్యాప్ చేశారు?.. ప్రభాకర్‌రావును ప్రశ్నించిన సిట్



హైదరాబాద్, 19జూన్ (క్రాంతి న్యూస్):ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో సిట్ బృందం నాలుగో సారి సుదీర్ఘంగా ప్రశ్నించింది. దాదాపు 8 గంటలుగా ఆయన్ను సిట్ అధికారులు విచారించారు. ప్రధానంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు అధికార ప్రతినిధి జైపాల్‌రెడ్డి, మరికొందరు రాజకీయ నేతలు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్‌రావును పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ లోతుగా ప్రశ్నించారు.

618 మంది ఫోన్లను ప్రభాకర్‌రావు బృందం ట్యాప్ చేసినట్టు ఇప్పటికే సిట్ గుర్తించింది. బాధితులను పిలిపించి వారి వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేస్తున్నారు. వారిచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే సిట్ అధికారులు ప్రభాకర్‌రావును ప్రశ్నించినట్టు సమాచారం. మరో వైపు నిన్న ప్రణీత్‌రావును కూడా సుదీర్ఘంగా ప్రశ్నించిన అధికారులు అతని వాంగ్మూలం ఆధారంగా కూడా ప్రభాకర్‌రావును విచారించినట్టు తెలుస్తోంది. ప్రణీత్‌రావుకు ప్రభాకర్‌రావు ఇచ్చిన ఆదేశాలేంటి? ఎంత మంది ఫోన్లు ట్యాపింగ్ చేయాలని చెప్పారు, ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ వ్యవహారం మొత్తం కొనసాగింది? అనే కోణాల్లో విచారణ సాగింది.

# చంద్రబాబు, రేవంత్ మధ్య ఉన్న అంబికా దర్బార్ బత్తే ఈ ఆదిత్యనాథ్ : హరీశ్‌రావు



హైదరాబాద్, 19జూన్ (క్రాంతి న్యూస్):సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎంకు ఏ మాత్రం శ్రద్ధ లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఎందుకు మాట్లాడుతున్నావు రేవంత్ రెడ్డి. గోదావరి కృష్ణా జలాలు మీ అయ్య సొమ్మా..? నువ్వు తెలంగాణకు కాపలాదారు మాత్రమే. రాష్ట్ర హక్కులను చంద్రబాబుకు రాసిస్తా.. ఆంధ్ర ప్రదేశ్‌కు రాసిస్తా అంటే రాష్ట్ర ప్రజలు ఊరుకోరు. ఎవరు చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. తప్పుడు సమాచారం ఇస్తే జైల్లో వేస్తామని హెచ్చరికలు పొందిన వ్యక్తి ఈరోజు రేవంత్ రెడ్డికి సలహాదారుడు. తెలంగాణ ప్రయోజనాలు దెబ్బకొడుతూ ఏపీకి వత్తాసు పలుకుతూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టులను కాపాడే ప్రయత్నం చేస్తే జైల్లో వేస్తామని కోర్టు బెదిరించింది. భగవంతుడికి భక్తుడికి అనుసంధానం అంబికా దర్బార్ బత్తి అంటున్నాడు రేవంత్. ఈరోజు చంద్రబాబు అనే భగవంతుడికి రేవంత్ అనే భక్తుడికి మధ్య ఉన్న అంబికా దర్బార్ బత్తి ఈ ఆదిత్యనాథ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

3000 టీఎంసీ అనే బ్రహ్మ పదార్థం కేసీఆర్ కనిపెట్టిండు అంటడు. గోదావరి నుండి ఎన్ని నీళ్లు సముద్రంలో కలుస్తాయని 60 ఏళ్ల లెక్కలు సీడబ్ల్యూసీ చెప్పింది. దాని ప్రకారం ప్రతి ఏటా కనీసం 3000 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. ఇదే విషయాన్ని కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో చెప్పారు. దీనికి కూడా రేవంత్ రెడ్డి వక్రీకరించారు. బనకచర్ల ముచ్చట ఇక్కడ లేదు. తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు పది అబద్దాలు మాట్లాడడం రేవంత్ రెడ్డి అలవాటు. నిన్న రేవంత్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్లో చదివిన దాన్ని నేను కూడా చదువుతాను. బనకచర్లకు నీళ్లు తీసుకువెళ్లాలని అందులో ఎక్కడా లేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

కృష్ణా నదిలో రెండు రాష్ట్రాలకు నీటి వినియోగం 1000 టీఎంసీలకు మించడం లేదు. ప్రతి సంవత్సరం 3000 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ చెప్తుంది. ఈ నీటిని రెండు రాష్ట్రాలు ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశంపై ఇద్దరు కూర్చొని మాట్లాడుకోవాలని రెండు రాష్ట్రాలకు లాభం చేకూరే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కేసిఆర్ సూచించారు. అదే పేజీలో చెప్పిన ఇంకో అంశాన్ని మాత్రం కావాలని చదవలేదు. చాలా స్పష్టంగా గోదావరి, కృష్ణా నదుల అనుసంధాన విషయంలో తెలంగాణను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లో ముందుకు పోకూడదని ఒకవేళ వెళ్తే తెలంగాణ అందుకు అంగీకరించదు అని చెప్పారు. దీని మాత్రం దాచి పెట్టిండు. 1000 టీఎంసీలు ఇచ్చి ఎన్నైనా పట్టుకోపో అంటున్నాడు. తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ల గురించి. ఎంతోమంది ఆత్మబలి దానాలు చేసుకున్నారు. నువ్వు ఉద్యమం చేయలేదు కాబట్టి నీకు తెలియదు. అడ్డదారిలో పార్టీలు మారుకుంటూ అధికారంలోకి వచ్చావు తప్ప ఉద్యమం చేయలేదు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కేసీఆర్ ఎన్నడూ అగ్రి చేయలేదు అసలు బనకచర్ల అనే చర్చ లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

జగన్‌తో ఏమి మాట్లాడామో ఎజెండా ఉంటే బయట పెట్టు. రెండు రాష్ట్రాలకు నదీజలాల గురించి కేసీఆర్ మాట్లాడారు. వాస్తవానికి ఆ ప్రస్తావన ముందుకు పోలేదు. జగన్ అంగీకరించలేదు. నది మార్గంగా నీళ్లు తేవాలని అప్పుడు అనుకున్నారు. దానివల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం పరిధిలో నీళ్లు వస్తాయి అని. కానీ ఈరోజు వీళ్లు చేస్తున్నది నది మార్గంగా కాకుండా, తెలంగాణ టచ్ కాకుండా 200 టీఎంసీలు తన్నుకుపోతున్నారు. దీని ఆపాల్సిన బాధ్యత మన మీద లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# 12 మంది మావోయిస్టులు లొంగుబాటు



కొత్తగూడెం, 19జూన్ (క్రాంతి న్యూస్): వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులు సరెండర్ అవుతున్నారు. తాజాగా కొత్తగూడెం ఎస్పీ ముందు 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులున్నారు. గత ఆరు నెలల్లో 294 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

కాగా, ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం తెల్లవా రుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక నేతలు సహా ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కింటుకూరు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గ్రేహౌండ్స్ బల గాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టులకు, గ్రేహౌండ్స్ బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకు న్నాయి.

ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్, అలియాస్ ఉదయ్, అలి యాస్ బిర్సు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ, ఏఓబీ జోనల్ కమిటీ ఏరియా కమిటీ సభ్యురాలు అంజు మరణించారు. వీరిలో రవి తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు.

# నెల్లూరు రైల్వే కోర్టుకు మాజీ మంత్రి



నెల్లూరు,19 జూన్ (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని గురువారం నెల్లూరు రైల్వే కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ముత్తుకూరు సమీపంలో అనధికార టోల్ గేట్ల ఏర్పాటు కేసులో కాకాణి ఏ1 ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసులోని కాకాణని పోలీసులు కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు కొనసాగుతున్నాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో తన నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే మార్గంలో టోల్‌గేట్‌ను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలను కాకాణి వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ఒక్కో వాహనం నుంచి రూ. 10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేశారని విచారణలో తేలింది.

దీనిపై ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా కాకాణి ఉన్నారు. అలాగే మరో పది మంది అనుచరులపై కూడా కేసు నమోదు అయింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాకాణిని పీటీ వారెంట్‌పై రైల్వే కోర్టులో హాజరుపర్చగా.. విచారణ అనంతరం ఆయనను తిరిగి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించనున్నారు. కాగా.. మాజీ మంత్రి ఇప్పటికే మూడు కేసుల్లో నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, రవాణా.. అక్రమ గ్రావెల్ తవ్వకాలు, ఫొటోల మార్ఫింగ్ తదితర కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకాణి.. నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

మరోవైపు సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు, అనుమతుల కోసం అక్రమ మార్గాలు అనుసరించడం, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకం ఫోర్జరీ తదితర ఆరోపణలపై నమోదైన కేసులో ఏ2గా ఉన్న కాకాణికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ వ్యవహారంపై వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో 2021 జూన్ 21న నమోదైన కేసు ఆధారంగా ఈ ఏడాది ఫిబ్రవరి 15న సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా నిరంజన్‌రెడ్డి ఉండగా, ఏ2గా కాకాణి గోవర్ధరెడ్డి పేరు నమోదు చేశారు. అంతే కాకుండా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారంటూ కాకాణిపై కేసు నమోదు అయ్యింది.

ఇక క్వార్ట్జ్ అక్రమాలు, భారీ పేలుళ్ల పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసులోనూ కాకాణి ఏ4 నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో కాకాణికి కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి పలుమార్లు కాకాణికి నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోగా పోలీసుల నుంచి తప్పించుకుని తిరిగారు. ఎట్టకేలకు బెంగళూరులో కాకాణిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. నెల్లూరు తీసుకువచ్చి వెంకటగిరి కోర్టులో హాజరుపర్చగా.. ఆయనకు న్యాయస్థానం రిమాండ్ విధించింది.

# యుద్ధాలు వీడి శాంతి బాటలో నడవాలి : గణపతి సచ్చిదానంద స్వామి



తిరుమల,19 జూన్ (క్రాంతి న్యూస్): యుద్ధాలతో సాధించేది ఏమి లేదని, శాంతి మార్గమే అందరికి శరణ్యమని గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. గురువారం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అంతకుముందు సచ్చిదానంద స్వామిని ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలపూర్వకంగా స్వాగతం పలికారు. రంగనాయక మండపంలో తీర్థప్రసాదాలు అందించి శాలువతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరినొకరు కొట్టుకోవడం వల్ల ఉపయోగాలు లేవని అన్నారు. యుద్ధాల వల్ల అందరికి బాధ కలుగుతుందని, అనేక రకాలుగా నష్టాలు వస్తాయని అన్నారు. యుద్ధాలు చేస్తున్న వారికి సద్బుద్ధి ఇవ్వాలని, ప్రజలచే ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజల సంక్షేమానికి పనిచేయాలని, యుద్ధాల కోసం కాదని హితవు పలికారు. వేంకటేశ్వరుడికి ఇష్టమైన గోవులను రక్షించాలని, వాటికి ప్రతిరోజు ఆహారం ఇవ్వాలని కోరారు.

# విశాఖ తీరంలో చేపల వేటపై ఆంక్షలు..



విశాఖపట్నం,19 జూన్ (క్రాంతి న్యూస్): విశాఖపట్నం సముద్ర తీరంలో చేపల వేటపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం. విశాఖపట్నం వేదికగా ఈ కార్యక్రమం భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం తీరంలో జూన్ 20, 21వ తేదీల్లో అంటే.. శుక్రవారం, శనివారం చేపల వేటపై ఆంక్షలు విధించారు. ఈ రెండు రోజుల్లో ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారని.. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరణ ఇచ్చారు.

ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తరలి రానున్నారు. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

మరోవైపు.. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల నిషేధ కాలం శనివారంతో అంటే.. జూన్ 14వ తేదీతో ముగిసింది. దీంతో మత్స్యకారులు చేపల వేటకు బయలుదేరారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల విరామం జూన్ 14వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో చేపల వేట సాగించడానికి మత్స్యకారులు అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీ అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు సముద్రంలో చేపలు, రొయ్యలు, ఇతర సంపద వేటపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం విదితమే.

# రౌడీలను ఏకం చేసి ప్రజల్ని భయపెట్టాలని చూస్తున్నారు




అమరావతి,19 జూన్ (క్రాంతి న్యూస్):ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రాడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని పయ్యావుల విమర్శించారు. రాష్ట్రంలో రౌడీలను తన వెనక నడవమని జగన్ చెప్తున్నారని.. జగన్ ఎప్పుడూ భయపెట్టి రాజకీయం చెయ్యాలని అనుకుంటారని పయ్యావుల చెప్పారు. 'అధికారంలో ఉన్నప్పుడు హౌస్ అరెస్టులు చేశారు. అధికారం పోయాక రౌడీలను ఏకం చేస్తున్నారు. రాజును రాజ్యం నుంచి తరిమేస్తే చాణుక్యుడు బందిపోటులను ఏకం చెయ్యి అని సలహా ఇస్తాడు.. ఇప్పుడు అదే సలహాను జగన్ ఫాలో అవుతున్నారు. గంజాయి, బ్లేడ్ బాచ్‌లను జగన్ ప్రోత్సాహిస్తున్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అని ఫ్లెక్సీలు కట్టి, రప్పా..రప్పా నరుకుతాం అంటున్నారు.' అని కేశవ్ తూర్పారబట్టారు

అరాచక పాలనను ప్రజలు రప్పా రప్పా నరికి ఏడాది అయిందన్న కేశవ్.. 'రప్పా.. రప్పా నరుకుతారట'.!, 'కు.. చెక్కేస్తాం'.. 'తొక్కుకుంటూ పోతాం'.. 'అంతు చూస్తాం..' 'నరుకుతాం నా కొడకల్లారా...' అంటోన్న ఉన్మాదులని నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్న జగన్ రెడ్డి, వీటి గురించి ఏమి చెప్తావ్ ? ఇవి కూడా సినిమా డైలాగులు అంటావా ? లేదా మేము ఇలాగే మాట్లాడుకుంటాం తప్పేముంది అంటావా ? అంటూ కేశవ్.. వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు.

మా వైసీపీ కార్యకర్త, టీడీపీ వాళ్ళని పొట్టేళ్ళ తల నరికినట్టు రప్పా రప్పా నరుకుతారు, మంచిదేగా అది..' అనే రీతిన జగన్ ప్రవర్తిస్తున్నారని, ఉన్మాదులని ఖండించాల్సింది పోయి, ప్రోత్సహిస్తున్న ఇలాంటి వాళ్ళని ఏమనాలి ? ఏమి చేయాలి ? బాబాయ్‌ని నరికినట్టు నరికేస్తే మంచిదే అంటున్నాడంటే, ఇతని మానసిక స్థితి సరిగ్గా ఉన్నట్టా, లేనట్టా ? అని పయ్యావుల ప్రశ్నించారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు



అమరావతి,19 జూన్ (క్రాంతి న్యూస్): ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు పై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి మండలం రెంటపాళల్లో వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి పోలీసులు పరిమిత వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు.

అయితే పరిమితి దాటి పోవడంతో కొర్రపాడు వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను నిలిపివేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న అంబటి, తన సోదరుడు మురళి, కార్యకర్తలు బారికేడ్ల వద్ద ఉన్న పోలీసులను నిలదీశారు. వారితో వాగ్వాదానికి దిగారు. ఒక దశలో బారికేడ్లను తోసేసి పోలీసులను నెట్టివేశారు. ఈ సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ 188,332, 353, 427 సెక్షన్ల కింద అంబటిపై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అదే విధంగా జగన్ పర్యటనలో నిబంధనలు అతిక్రమించారన్న కారణంగా సత్తెనపల్లి పట్టణ పోలీసులు వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



తిరుమల,19 జూన్ (క్రాంతి న్యూస్): తిరుమల కు వచ్చే భక్తులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుడ్‌న్యూస్ తెలిపింది. తిరుమలలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ ఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొంచిందని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు.

తిరుమలలోని అశ్విని ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్రైవేట్ వాహనాలు భక్తుల నుంచి వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని చెప్పారు . ఈ ఉచిత ట్రిప్పుల ద్వారా భక్తులకు, ఆర్టీసీకి అదనపు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ శ్రీవారి ధర్మ రథాల ద్వారా తిరుమలలో ప్రతిరోజూ 300 ట్రిప్పులను తిప్పుతోందని చెప్పారు. ఆర్టీసీ బస్సులు తోడవ్వడంతో అదనంగా 80 ట్రిప్పులు తిప్పేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రతి రెండు నిమిషాలకు బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు.

భక్తులు బస్టాండ్ వద్దకు రాకుండా తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను ఎక్కడం ద్వారా నేరుగా తిరుపతికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఏ ప్రాంతంలో బస్సు ఎక్కినా తిరుమల నుంచి తిరుపతికి మాత్రమే ఛార్జీలు ఉంటాయని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ సర్వీసులను భక్తులు వినియోగించుకోవాలని భక్తులను కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్, టీటీడీ ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటరావు, డిప్యూటీ సీటీఎం విశ్వనాథ్, డిప్యూటీ సీఎంఈ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా?: వైఎస్ షర్మిల



వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని, ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబసభ్యుల మీద ప్రమాణం చేసి నిజం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చిందో విచారణకు పిలిచి ప్రశ్నించాలని, ట్యాపింగ్‌లో నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఆమె శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడారు.

"కేసీఆర్, జగన్ ఆనాడు నీచ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ చేశారు. నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదని నాపై నిఘా పెట్టారు. నేను ఎవరిని కలుస్తున్నానో గ్రహించి నాకు మద్దతు ఇవ్వకుండా పెద్ద పెద్ద నాయకులను ఆపేశారు. ఇదంతా ఫోన్ ట్యాపింగ్ చేసి జరిపిన కుట్రనే. సుబ్బారెడ్డి చేతిలో నా ఆడియో ఉంది. స్వయంగా నేనే విన్నా. ఆస్తుల విషయంలో కుట్రలు పన్ని సుబ్బారెడ్డితో జగన్ అబద్ధాలు చెప్పించారు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారాయి కాబట్టి ఫోన్ ట్యాపింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో విచారణ జరుగుతోంది. చంద్రబాబుకి అనుకూలంగా మాట్లాల్సిన అవసరం నాకు లేదు.

జగన్ తీరు అలీబాబా 40 దొంగల మాదిరిగా ఉంది. ఇంత చేసిన జగన్‌కు ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు అంటే ఎలా? దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా? ఫోన్ ట్యాపింగ్ కేసులో సుబ్బారెడ్డిని కూడా పిలిచి విచారణ జరపాలి. ఫోన్ ట్యాపింగ్ నా వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుంది. నా ఫోన్ మాత్రమే అని భావించాను.. వందల మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఇప్పుడే తెలుస్తుంది. అందరికీ న్యాయం జరగాలి"అని షర్మిల అన్నారు.

# మా ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవు



జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ చిట్‌చాట్ చేశారు.

రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని చెప్పారు మంత్రి నారా లోకేష్.

ప్రధాని మోదీ సలహాలు, సూచనలు పాటిస్తాం..

రాజకీయాల్లో ఎలా ఎదగాలి, కార్యకర్తలతో ఎలా మెలగాలన్న విషయాలు మోదీ చాలా చక్కగా వివరించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాని మోదీ సలహాలు, సూచనలను ఎప్పుడూ పాటిస్తానని చెప్పారు. ప్రధానితో దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ప్రధానితో జరిగిన సమావేశం తనకు మంచి ప్రేరణ కలిగించిందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయని.. మనం మంచి హృదయంతో పని చేస్తే ప్రజలు వాటిని అర్థం చేసుకుంటారని ప్రధాని తనకు చెప్పారని గుర్తుచేశారు. మనం చేసే పనిలో ఉద్దేశం మంచిదైతే ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం ముఖ్యం కాదని.. ప్రజల హృదయాలకు దగ్గరయ్యే విధంగా వాటిని అమలు చేయడమే ముఖ్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక...

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రులు తమకు హామీ ఇచ్చారని మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు. ఏపీలో విద్యారంగంలో చేపట్టబోయే సంస్కరణల గురించి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చాలా ఆసక్తి చూపించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ అధికారులతో కలిసి మరోసారి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నైపుణ్యంతో కూడిన విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అందించేందుకు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌కి సంబంధించిన సంస్థతో చర్చలు జరిపామని వెల్లడించారు. తమ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపైన నివేదిక తయారు చేస్తున్నామని చెప్పారు. ఒక్కొక్క ఎమ్మెల్యేని పిలిచి వాళ్ల పనితీరుకు సంబంధించిన నివేదికను వాళ్లకు అందజేస్తామని అన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు తమ పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందని.. దానికోసం వారికి మూడు నెలల సమయం ఇస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

# ఏపీ లాసెట్‌లో టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు 739వ ర్యాంక్..



నందిగామ , 19జూన్ (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వెలువడిన లాసెట్ఫలితాల్లో ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ టీడీపీ మహిళా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అద్భుత ప్రతిభను కనబరిచారు. మొత్తం 120 మార్కులకు 95 మార్కులు సాధించి 739వ ర్యాంకును పొందారు. ఒకవైపు చట్టసభలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. మరోవైపు న్యాయ విద్యను అభ్యసించి అందులోనూ ఉత్తమ ఫలితాలు సాధించడం పలువురి ప్రశంసలకు కారణమైంది.

తండ్రి ఆశయాలకు అనుగుణంగా..

తంగిరాల సౌమ్య తండ్రి, దివంగత తంగిరాల ప్రభాకరరావు, న్యాయవాదిగా అనేకమందికి సేవలందించారు. ఆయన బాటలోనే తాను కూడా న్యాయశాస్త్రం (లా) చదవాలని నిర్ణయించుకున్నట్లు సౌమ్య తెలిపారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చే దిశగా ఈ న్యాయ విద్య తన రాజకీయ ప్రస్థానానికి మరింత పదును పెడుతుందని ఆమె విశ్వసిస్తున్నారు. శాసనసభ్యురాలిగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో.. చట్టాలపై అవగాహన తన విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి తోడ్పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

వాస్తవానికి.. తంగిరాల సౌమ్య చదివింది బీటెక్. ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఆమె సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా కూడా పనిచేశారు. అయితే.. తండ్రి ఆకస్మిక మరణంతో ఆమె రాజకీయాల్లోకి ప్రవేశించాల్సి వచ్చింది. ఇది ఆమె జీవితంలో ఒక అనూహ్య మలుపు. 2014లో జరిగిన ఉపఎన్నికల్లో నందిగామ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, శాసనసభలో నందిగామ నియోజకవర్గ తొలి మహిళా శాసనసభ్యురాలుగా రికార్డు సృష్టించారు. 2019 ఎన్నికల్లో ఆమె ఓడిపోయినప్పటికీ.. ప్రజాసేవ పట్ల ఆమెకున్న నిబద్ధత చెక్కుచెదరలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి.. ప్రజల మద్దతును తిరిగి పొందారు. నవంబర్ 12న ఆమె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్‌గా నియమితులయ్యారు. ఇది ఆమెకు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

లాసెట్ ఫలితాలు..

ఏపీ లాసెట్ ఫలితాలను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గురువారం మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈసారి కూడా లాసెట్, పీజీ లాసెట్ టాపర్లలో అమ్మాయిలే పైచేయి సాధించి సత్తా చాటారని మంత్రి ప్రశంసించారు. ఈ పరీక్షకు మొత్తంగా 27,253 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 21,251 మంది హాజరయ్యారు. వారిలో 20,826 మంది అర్హత సాధించారు. ఇది న్యాయ విద్య పట్ల యువత, ముఖ్యంగా మహిళల ఆసక్తిని తెలియజేస్తుంది.

జూన్ 5న ఏపీ లాసెట్-2025 పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలో విజయం సాధించిన అందరికీ మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. తంగిరాల సౌమ్య విజయం కేవలం ఆమె వ్యక్తిగత ఘనత మాత్రమే కాదు.. విద్య, రాజకీయాలు, సామాజిక సేవలను సమతుల్యం చేసుకోగల మహిళా నాయకులకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. ఆమె న్యాయ విద్య ద్వారా పొందే పరిజ్ఞానం.. ఆమె శాసనసభ్యురాలిగా, ప్రభుత్వ విప్‌గా ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ చేయడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నారు. ప్రజా సమస్యలను చట్టపరంగా అర్థం చేసుకోవడం, పరిష్కరించడంలో ఆమె నూతన పాత్ర మరింత కీలకంగా మారుతుంది.

# ఆక్స్‌ఫర్డ్ ఫోరమ్‌లో ప్రసంగించనున్న కేటీఆర్ !



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఈ నెల జూన్ 20-21 తేదీల్లో యునైటెడ్ కింగ్‌డమ్ లోని ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ లో నిర్వహించనున్న Oxford India Forum లో పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్, "భారత అభివృద్ధికి ఫ్రంటియర్ టెక్నాలజీల పాత్ర" అనే అంశంపై ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగంలో ఆయన తెలంగాణ అభివృద్ధి మోడల్, సాంకేతిక పరిజ్ఞానంను వినియోగించి సాధించిన సమగ్ర అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించిన విధానం వంటి అంశాలను ప్రస్తావించనున్నారు.తెలంగాణ రాష్ట్రం విశిష్ట అభివృద్ధి విధానంతో ప్రపంచంలో అనేక దేశాల దృష్టిని ఆకర్షించగా, ఇప్పుడు ఆ మోడల్‌ను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించనున్న కేటీఆర్ ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

# యుకె మాజీ ప్రధానితో సీఎం రేవంత్ భేటీ !



న్యూఢిల్లీ, 19జూన్ (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు న్యూఢిల్లీలో యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గంటపాటు విశ్లేషణాత్మక చర్చ జరిగింది.

ఈ సందర్భంగా, రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళిక 'తెలంగాణ రైజింగ్ 2047' లోని ప్రధాన అంశాలను ముఖ్యమంత్రి బ్లెయిర్‌కు వివరించారు. కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండవ వార్షికోత్సవం సందర్భంగా, 2025 డిసెంబర్ 9న ఈ విజన్ డాక్యుమెంట్ అధికారికంగా విడుదల చేయనుంది.

టోనీ బ్లెయిర్ తన పదవీ విరమణ తర్వాత, "టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్" ను స్థాపించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులకు కాంక్రీట్ అభివృద్ధి వ్యూహాలను రూపొందించడానికి.. అమలులోకి తీసుకురావడానికి సహాయపడే సంస్థగా టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ గుర్తింపు పొందింది.

ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య పరస్పర సహకారం కోసం ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం 'తెలంగాణ రైజింగ్ 2047' కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, అమలులో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని ఏర్పడనుంది.

**తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలపై బ్లెయిర్ ప్రత్యేక ఆసక్తి**

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయదారులు, యువత, మహిళలు వంటి ముఖ్యమైన సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను వివరిస్తూ, కోర్ అర్బన్, పరి-అర్బన్, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా రూపొందించిన మైక్రోప్లానింగ్ దృక్కోణాన్ని పరిచయం చేశారు.

తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలో స్థిరత్వానికి ఇచ్చిన ప్రాధాన్యతను బ్లెయిర్ ప్రశంసించారు. ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి కీలక ప్రాజెక్టులపై ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో పాటు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు డా.మళ్ళు రవి, రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, కార్యనిర్వహణ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు హాజరయ్యారు

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-IIను మంజూరు చేయండి..

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి



ఢిల్లీ, 19జూన్ (క్రాంతి న్యూస్):ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-II అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-II సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-II ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# మూత్రపిండాలకు ఆరోగ్యాన్ని ఇచ్చే ఆహారాలు ఇవే..

హెల్త్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్): రోజు రోజుకీ క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఏదాది ఏదాదికి మిలియన్లకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. అయితే కొన్ని రకాల క్యాన్సర్లు అత్యంత ప్రమాదకరం. అటువంటి క్యాన్సర్ లో ఒకటి కిడ్నీ క్యాన్సర్. మనిషి శరీరంలోని ప్రధాన అవయవాల్లో కిడ్నీలు ఒకటి. వీటి ప్రధాన విధి రక్తాన్ని ఫిల్టర్ చేయడం. అయితే కొన్నిసార్లు కిడ్నీల లోపల మాస్ (పెరుగుదల లేదా కణితులు) అభివృద్ధి చెందుతాయి. ఈ ఎదుగుదలలలో కొన్ని క్యాన్సర్ కణితులుగా మారతాయి.

ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం జూన్ మూడవ గురువారం రోజున ప్రపంచ కిడ్నీ క్యాన్సర్ దేగా జరుపుకుంటారు. ఈ తీవ్రమైన వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. కిడ్నీ క్యాన్సర్‌ను రీనల్ క్యాన్సర్ అని కూడా అంటారు. ఇది మూత్రపిండాలలో సంభవించే ప్రాణాంతక వ్యాధి. కిడ్నీ కణాలు అనియంత్రితంగా పెరగడం ప్రారంభించినప్పుడు ఈ వ్యాధి ప్రమాదం పెరుగుతుంది. ఈ కణాలు క్రమంగా కణితులుగా మారుతాయి.

మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే.. జీవనశైలిలో కొన్ని అవసరమైన మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. అదే సమయంలో తినే ఆహారం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ రోజు మూత్రపిండాలకు ఆరోగ్యాన్నిచ్చే ఆహారాల గురించి తెలుసుకుందాం. అదే సమయంలో ఈ తీవ్రమైన వ్యాధి లక్షణాల గురించి కూడా తెలుసుకుందాం. తద్వారా ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స పొందవచ్చు.




### కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు

మూత్రంతో పాటు రక్తస్రావం.

మూత్రం రంగు గులాబీ, ఎరుపు లేదా గోధుమ రంగులో ఉంటుంది.

నిరంతర నడుము నొప్పి.

ఆకస్మికంగా బరువు తగ్గడం.

ఆకలి లేకపోవడం.

ఎప్పుడూ అలసిపోయినట్లు అనిపించడం

తరచుగా జ్వరం వస్తూ ఉండడం

రక్తం లేకపోవడం.

రాత్రి సమయంలో కూడా అధికంగా చెమటలు పడుతుంటే

### తినాల్సిన ఆహార పదార్థాలు

బెర్రీలు స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలు మూత్రపిండాల ఆరోగ్యాన్ని బాగా చూసుకుంటాయి . నిజానికి వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మూత్రపిండాలను వాపు , ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి.

క్యాప్సికమ్ భారతీయ వంట ఇంట్లో ఉండే కూరగాయ. ఇది అంటే చాలామందికి ఇష్టం. ఇది మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీనిలో ఉండే విటమిన్ ఎ , సి మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తాయి. దీనిలో సోడియం పరిమాణం కూడా చాలా తక్కువగా ఉంటుంది. దీని కారణంగా, ఇది మూత్రపిండాలకు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.

చేపలు మన మూత్రపిండాలకు ఒక వరం అని చేపవచ్చు. సాల్మన్, మాకెరెల్ , ట్యూనా వంటి చేపలలో మంచి మొత్తంలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు కనిపిస్తాయి. అయితే చేపలలో ఎక్కువ ప్రోటీన్ ఉన్నందున వాటిని పరిమిత పరిమాణంలో తినాలి.

గుడ్డులోని తెల్లసొన: మాంసాహారులైతే తినే ఆహారంలో గుడ్డులోని తెల్లసొనను చేర్చుకోవాలి. ఇది మూత్రపిండాలకు ఆరోగ్యకరమైన ఎంపిక.

ఎర్ర ద్రాక్షలు రుచితో నిండి ఉండటమే కాదు మూత్రపిండాల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయి. వీటిల్లో మంచి మొత్తంలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. అవి మంటను తగ్గించగలవు. దీని కారణంగా మూత్రపిండాల సమస్యలను నివారిస్తాయి.

# ఈ విత్తనాల గురించి మీకు తెలుసా..? అద్భుతమైన లాభాలను అందిస్తాయి..!



హెల్త్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్):నారింజ, ఎరుపు రంగులో మిక్స్ అయి ఉన్న ఈ విత్తనాలను మీరు ఎప్పుడైనా చూశారా..? వీటినే అన్నాట్టో సీడ్స్ అంటారు. ఈ విత్తనాలను సహజసిద్ధమైన ఫుడ్ కలరింగ్, ఫ్లేవరింగ్ ఏజెంట్‌గా ఉపయోగిస్తారు. అయితే ఈ విత్తనాల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. వీటి ద్వారా మనం పలు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అన్నాట్టో సీడ్స్‌లో అనేక రకాల శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా బిక్సిన్, నోర్‌బిక్సిన్ వంటి కెరోటినాయిడ్స్ ఈ విత్తనాల్లో అధికంగా ఉంటాయి. అందుకనే ఈ విత్తనాలు ఆ రంగులో ఉంటాయి. అన్నాట్టో విత్తనాల్లో టోకోట్రైనాల్స్ ఉంటాయి. ఇది మన శరీరంలో విటమిన్ ఇగా మారుతుంది. టెర్పిన్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా ఈ విత్తనాల్లో అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. వయస్సును వెనక్కి మళ్లించడంలోనూ ఈ విత్తనాలు అద్భుతంగా పనిచేస్తాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. అన్నాట్టో విత్తనాలలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ విత్తనాల్లో ఉండే టోకోట్రైనాల్స్ మన శరీరంలో విటమిన్ ఇ గా మారి రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

### క్యాన్సర్లు రాకుండా..

అన్నాట్టో విత్తనాల్లో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు. ఈ విత్తనాల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి పలు రకాల బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నవారు లేదా చర్మ సమస్యలు ఉన్నవారు ఈ విత్తనాలను తీసుకుంటే ఫలితం ఉంటుంది. గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. ఈ విత్తనాల్లో క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తుంది. కిడ్నీల ఆరోగ్యం కోసం కూడా ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను కిడ్నీలు మరింత సమర్థవంతంగా బయటకు పంపేలా చేస్తాయి.

### ఎలా తీసుకోవాలి..?

అన్నాట్టో విత్తనాల ద్వారా లాభాలు చాలానే ఉన్నాయి. అయితే మరి ఈ విత్తనాలను ఎలా తీసుకోవాలి..? అని చాలా మందికి సందేహం వస్తుంది. ఇక ఈ విత్తనాలను ఎలా తినాలంటే.. వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా మెత్తని పొడిలా చేసి మీరు రోజూ చేసుకునే వంటలపై చల్లి తినవచ్చు. అన్నాట్టో సీడ్స్‌కు చెందిన ఆయిల్ కూడా లభిస్తుంది. దీన్ని కూడా ఉపయోగించవచ్చు. అన్నాట్టో విత్తనాలకు చెందిన ట్యాబ్లెట్లు కూడా లభిస్తాయి. అయితే వీటిని డాక్టర్ సలహా మేరకు వాడుకోవాల్సి ఉంటుంది. ఇలా అన్నాట్టో సీడ్స్‌తో అనేక లాభాలను పొందవచ్చు.

# కాకరకాయలతో ఎన్ని లాభాలో ..

హెల్త్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్): షుగర్ కంట్రోల్ అవ్వాలనుకునే డయాబెటిస్ బాధితులకు కాకరకాయ వరం లాంటిది అంటున్నార ఆరోగ్య నిపుణులు. కాకరకాయలోని గుణాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాదు..కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.



కాకరకాయ కూరతో పాటుగా జ్యూస్‌లా కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దాంతో కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువ ఆహారం తీసుకోకుండా చేస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

కాకరకాయలో విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. అలాగే, కాకరకాయ జ్యూస్‌లోని విటమిన్ ఎ, సి వంటి యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. మొటిమలను తగ్గించడంలో చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

తరచూ కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలోని విష వ్యర్థాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది.

కాకరకాయలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది ముఖ్యంగా రొమ్ము, ప్రోస్టేట్ పెద్దప్రేగు క్యాన్సర్ల నివారణలో సహాయపడుతుంది. కాకరకాయలో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి కంటి సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది. ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. దంతాలను బలంగా ఉంచుతుంది.

# డబ్ల్యూటీసీ నూతన సీజన్‌లో ఏ దేశం ఎన్ని టెస్టులు ఆడనుందంటే..?

స్పోర్ట్స్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్): వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ నూతన సీజన్ బంగ్లాదేశ్, శ్రీలంక టెస్ట్ సిరీస్‌తో ఇప్పటికే ప్రారంభమైంది. డబ్ల్యూటీసీ 2023- 25 ఫైనల్ విజేతగా సౌతాఫ్రికా నిలిచిన విషయం తెలిసిందే. ఆసీస్‌తో జరిగిన పోరులో సౌతాఫ్రికా బ్యాటర్ ఐడెన్ మార్‌క్రమ్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన శతకం బాదాడు. అలాగే కెప్టెన్ టెంబ బవుమా .. అర్ధశతకం సాధించాడు.



వీరిద్దరి పోరాట పటిమతో దక్షిణాఫ్రికా 27 ఏళ్ల తర్వాత మరోసారి ఐసీసీ టైటిల్ నెగ్గింది. కానీ దక్షిణాఫ్రికా గత సీజన్‌లో కేవలం 12 టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. మిగతా జట్లన్నీ సఫారీల జట్టు కన్నా ఎక్కువ మ్యాచ్‌లే ఆడాయి. అత్యధికంగా ఇంగ్లండ్ 22 మ్యాచ్‌లు ఆడింది. 19 మ్యాచ్‌లతో టీమ్ఇండియా , ఆస్ట్రేలియా రెండో స్థానంలో, 14 టెస్ట్ మ్యాచ్‌లతో న్యూజిలాండ్, పాకిస్థాన్ మూడో స్థానంలో ఉన్నాయి.

అలాగే దక్షిణాఫ్రికా.. డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు వెళ్లే క్రమంలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో ఆడలేదు. స్వదేశంలో భారత్‌తో కేవలం 2 టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. అదే సమయంలో టీమ్ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఒకదానితో ఒకటి 5 మ్యాచ్‌లు ఆడాయి. అంటే ఆయా జట్లు బలమైన ప్రత్యర్థులతో ఎక్కువ మ్యాచ్‌లు ఆడాయి. దక్షిణాఫ్రికా తక్కువ మ్యాచ్‌లు ఆడటాన్ని, బలమైన ప్రత్యర్థులతో ఆడకపోవడాన్ని పలువురు క్రికెట్ అభిమానులు తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ 2025-27 సీజన్‌లో ఏ దేశం ఎన్ని మ్యాచ్‌లు ఆడనుందనే అంశంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సారి అన్ని జట్లకంటే ఎక్కువగా ఆస్ట్రేలియా 22 మ్యాచ్‌లు ఆడనుంది. తర్వాత ఇంగ్లండ్ 21, టీమ్ఇండియా 18, న్యూజిలాండ్ 16, దక్షిణాఫ్రికా 14, పాకిస్థాన్ 13, బంగ్లాదేశ్, శ్రీలంక 12 మ్యాచ్‌ల చొప్పున ఆడనున్నాయి. స్వదేశంలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ 11, టీమ్ఇండియా 9, దక్షిణాఫ్రికా 8, న్యూజిలాండ్, వెస్టిండీస్ 7, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్ 6 మ్యాచ్‌లు ఆడనున్నాయి.

భారత్ స్వదేశంలో వెస్టిండీస్‌తో 2, దక్షిణాఫ్రికాతో 2, ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్‌లు ఆడనుంది. అలాగే విదేశంలో ఇంగ్లండ్‌తో 5, శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో భాగంగా జూన్ 20 టీమ్ఇండియా, ఇంగ్లండ్‌తో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది.

# నేటి నుంచి ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్.. భారత్ ప్లేయింగ్ 11 ఇదే

స్పోర్ట్స్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్)ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్ వెళ్లిన టీమిండియా ఒక టఫ్ ఫైట్‌కు సిద్ధం కాబోతుంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య శుక్రవారం నుంచి లీడ్స్‌లోని హెడింగ్లీలో తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ టెస్ట్‌తో శుబ్‌మన్ గిల్ తన టెస్ట్ కెప్టెన్సీని మొదలు పెట్టనున్నాడు. కెప్టెన్‌గా తొలి టెస్ట్ గెలవాలనే ఒత్తిడి అతనిపై ఉంది. సో.. ఇది గిల్‌కు ఒక అగ్నిపరీక్ష లాంటిదే. ఇక తొలి టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఇప్పటికే తమ ప్లేయింగ్ 11ని ప్రకటించగా, టీమిండియా ఇంకా వెల్లడించలేదు. భారత వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ బుధవారం శుబ్‌భ్‌మాన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని తెలిపాడు.



విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఖాళీగా ఉన్న స్థానం ఇది. ఇక ఐదో స్థానంలో పంత్ బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. మరి ఎంతో కీలకమైన నంబర్ 3లో ఎవరు బ్యాటింగ్ చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. లీడ్స్ వాతావరణం వేడిగా ఉండటంతో స్పిన్‌కు కాస్త అనుకూలంగా ఉండే ఛాన్స్ ఉంది. దాంతో రవీంద్ర జడేజాతో పాటు కుల్దీప్ యాదవ్‌ను ప్లేయింగ్ 11లో ఉండే అవకాశం మెండుగా ఉంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ కు ముందు భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మొదటి మ్యాచ్ లో కచ్చితంగా ఆడతానని చెప్పాడు. బుమ్రాతో పాటు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ లేదా అర్ష్ దీప్ సింగ్ కూడా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటారు.

మొత్తంగా ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్‌లో టీమిండియా ప్లేయింగ్ 11 ఇలా ఉండే అవకాశం ఉంది.. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్/సాయి సుదర్శన్, శుభమాన్ గిల్, రిషబ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్/కుల్దీప్ యాదవ్/నితీష్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్. కాగా ఇంగ్లాండ్ ఇప్పటికే తమ ప్లేయింగ్ 11ను ప్రకటించింది. వారి ప్లేయింగ్ 11 చూసుకుంటే.. బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ ఉన్నారు.

# సెలెక్షన్ నా చేతుల్లో లేదు.. ఇప్పటికీ ఆడేందుకు సిద్ధం


స్పోర్ట్స్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్): ఆటకు ఎల్లప్పుడూ దగ్గరగానే ఉంటున్నా అని, ఎప్పుడు అవకాశం లభించినా ఆడేందుకు సిద్ధంగా ఉన్నా అని టీమిండియా సీనియర్ బ్యాటర్ చెతేశ్వర్ పుజారా తెలిపాడు. సెలెక్షన్ తన చేతుల్లో లేదని, ఆ విషయం గురించి పెద్దగా ఆలోచించట్లేదన్నాడు. కచ్చితంగా క్రికెట్ ఆడటాన్ని కొనసాగిస్తా అని, భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశం లభిస్తే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదని పుజారా పేర్కొన్నాడు. 'నయా వాల్'గా పేరు తెచ్చుకున్న పుజారా.. ఫామ్ లేమితో భారత జట్టులో స్థానం కోల్పోయాడు. జూన్ 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో చివరగా ఆడాడు. ఆ మ్యాచ్ తర్వాత టీమిండియా తరపున ఆడలేదు. ప్రస్తుతం అతడు సెలెక్టర్ల దృష్టిలో లేడు.

ఇంగ్లండ్‌తో సిరీస్ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చెతేశ్వర్ పుజారా.. తనకు మళ్లీ భారత్ తరపున ఆడాలనే కోరికను బయటపెట్టాడు. 'నాకు కొన్ని లక్ష్యాలు ఉన్నాయి. అవకాశం లభిస్తే ఆడేందుకు ఇప్పటికీ నేను సిద్ధంగా ఉన్నా. నా ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ సాధన చేస్తున్నా. నా నియంత్రణలో ఉన్న ప్రతి దాన్ని పక్కాగా అమలు చేస్తున్నా. ఆటకు నేను ఎప్పుడూ దగ్గరగానే ఉంటున్నా. భారత జట్టులో అవకాశం ఎప్పుడు లభించినా ఆడేందుకు సిద్ధంగా ఉన్నా. అయితే సెలెక్షన్ నా చేతుల్లో లేదు, ఆ విషయం గురించి పెద్దగా ఆలోచించట్లేదు. ఒకటి మాత్రం చెబుతా.. క్రికెట్ ఆడటాన్ని నేను కొనసాగిస్తా. టీమిండియాకు మళ్లీ ఆడే అవకాశం లభిస్తే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదు' అని పుజారా తెలిపాడు.



ఇంగ్లండ్, భారత్ టెస్ట్ గురించి చెతేశ్వర్ పుజారా స్పందించాడు. 'ఇంగ్లండ్‌లో విజయం సాధించాలంటే.. భారత జట్టులోని ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయడం కీలకం. అక్కడి పరిస్థితులు కొత్త కుర్రాళ్లకు సవాలే. మొదటిసారి టెస్టు ఆడే ముందు సన్నద్ధత అవసరం. ప్రస్తుతం భారత జట్టు ప్రాక్టీస్ చేస్తుండడం సానుకూలాంశం. చాలా రోజులు మన ఆటగాళ్లకు సాధన చేసేందుకు సమయం దొరికింది. తొలి టెస్టు ప్రారంభమయ్యే సమయంలో ఆత్మవిశ్వాసంతో ఉండి.. ప్రాణాళికలను ఆచరణలో పెడితే ఫలితం ఉంటుంది. వీలైనంత త్వరగా జో రూట్‌ను ఔట్ చేయాలి. హ్యారీ బ్రూక్ కూడా బాగా రాణిస్తున్నాడు, అతడు కూడా కీలకమే. టీమిండియాకు జస్ప్రీత్ బుమ్రా కీలకం. ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు అతడే సమాధానం' అని పుజారా చెప్పుకొచ్చాడు.

# బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలరే.. కానీ!: బెన్ స్టోక్స్



స్పోర్ట్స్ న్యూస్ ,19 జూన్ (క్రాంతి న్యూస్): ఇంగ్లండ్, టీమ్ఇండియా ల మధ్య నేటి నుంచి అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ మాట్లాడాడు. బుమ్రా వరల్డ్‌క్లాస్ బౌలరే అయినప్పటికీ, అతడొక్కడే సిరీస్‌ను ఒంటి చేత్తో గెలిపించలేడన్నాడు. అలాగే తమ జట్టు ఆటగాళ్లు ఏ జట్టుకూ, ఏ ఆటగాడికి కూడా భయపడరన్నారు. వారంతా అంతర్జాతీయ క్రికెట్‌లో బలమైన ప్రత్యర్థులను ఎదుర్కొన్నారని కొనియాడాడు.

'అంతర్జాతీయ క్రికెట్‌లో భయం అనేది ఉండదు. అక్కడ బలమైన ప్రత్యర్థులను ఎదుర్కొనే ఉంటారు. మాకు బుమ్రా క్లాస్ తెలుసు. అతడు తన టీమ్ కోసం ఏం చేయగలడో కూడా మాకు అవగాహన ఉంది. కానీ మాకు అతడంటే భయం లేదు. కేవలం ఒక్క బౌలరే సిరీస్‌ను గెలిపిస్తాడు అని నేను అనుకోవడం లేదు. మొత్తం 11 మంది ఆటగాళ్లు సమష్టిగా రాణిస్తినే విజయం వరిస్తుంది. ఒక్కరి వల్ల మాత్రం కచ్చితంగా విజయం సాధ్యం కాదు' అని బెన్‌స్టోక్స్ వివరించాడు.

# సినిమా న్యూస్





## సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎప్పుడూ రుణపడి ఉంటాను : జెనీలియా

తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకున్న జెనీలియా బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్‌ని ప్రేమ వివాహం చేసుకున్న అనంతరం చాలారోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. చాలారోజుల తర్వాత మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది. ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సితారే జమీన్ పర్. ఈ చిత్రంలో జెనీలియా కథానాయకగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు జెనీలియా. ఈ క్రమంలోనే ఒక యాంకర్ జెనీలియాని అడుగుతూ.. మీకు సౌత్ ఇండస్ట్రీలో మంచి సినిమాలు చెప్పుకోదగ్గ పాత్రలు అందలేదు కదా అని అడుగుతాడు. దీనికి జెనీలియా స్పందిస్తూ.. యాంకర్ మాటాలను తప్పుబట్టింది. నాకు ఎప్పుడూ అలా జరుగలేదు. నా సౌత్ సినిమాలు చూసుకుంటే.. నాకు ఎప్పుడూ ఉత్తమ పాత్రలు వచ్చాయి. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నేను చేసిన పని నాకు చాలా గుర్తింపును తెచ్చిపెట్టింది. సౌత్ నా కెరీర్ ఎదిగిన స్థలం.. ఇక్కడ నాకు లభించిన పాత్రలను నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అంటూ జెనీలియా చెప్పుకోచ్చింది.

## అలా ఉండడమే విజయం!



తెరపై వైవిధ్యమైన కథలతో అలరిస్తూనే.. మరోవైపు నిర్మాతగా ఇటీవలే కొత్త పాత్రలోకి అడుగుపెట్టింది సమంత . ప్రస్తుతం తన రాబోయే సినిమాల చిత్రీకరణలతో తీరిక లేకుండా గడుపుతోన్న ఆమె స్వేచ్ఛగా ఉండడమే విజయమని అంటోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత మాట్లాడుతూ... "నన్ను విజయానికి నిర్వచనం అడిగితే.. స్వేచ్ఛ అని వెంటనే చెబుతాను. అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, బందీగా ఉండకపోవడమే స్వేచ్ఛ. రెండేళ్లుగా నా సినిమాలు ఏవీ విడుదల కాలేదు. ఈ విరామ సమయంలో నేను చాలా స్వేచ్ఛగా ఉన్నాను. ఎవరు ఏమనుకున్నా నేను గతం కంటే ఎక్కువ సక్సెస్‌ఫుల్‌గా ఉన్నా. నేను చేస్తోన్న పనులు నాకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తున్నాయ"ని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సమంత జాబితాలో 'మా ఇంటి బంగారం' , 'రక్త్‌బ్రహ్మాండ్' తదితర ప్రాజెక్టులు ఉన్నాయి. 'ఏమాయ చేసావె' చిత్రం 15ఏళ్ల తర్వాత వచ్చే నెల 18న రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రీరిలీజ్ ప్రమోషన్స్‌లో భాగంగా సామ్, చైతన్య పాల్గొంటారంటూ వార్తలు వస్తున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందిస్తూ . "ఇలాంటి వార్తలు ఎక్కడి నుంచి పుట్టుకొస్తున్నాయో నాకు తెలీదు. చిత్రబృందంతో కలిసి నేను ఆ సినిమాను ప్రచారం చేయడం లేదు అని క్లారిటీ ఇచ్చారు.



## ఇండియా మొత్తంలో ఒక్క అమ్మాయే..

ఈ సినిమా చూసిన తర్వాత ప్రతీ ఒక్కరికి ప్రేమతత్వం బోధపడుతుంది. థియేటర్‌కు వెళ్లిన ప్రేక్షకులు ప్రేమను గుండెల్లో నింపుకొని తిరిగొస్తారు. ఈ సినిమా ఓపెనింగ్ సీక్వెన్స్ అస్సలు మిస్ కావొద్దు. ఎందుకంటే రివర్స్ స్క్రీన్‌ప్లేతో నడిచే చిత్రమిది' అన్నారు ఫణీంద్ర నర్సెట్టి. ఆయన దర్శకత్వంలో అనంతిక సనీల్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన పొయెటిక్ లవ్‌స్టోరీ '8వసంతాలు'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నాయిక పాత్రకోసం క్లాసికల్ డ్యాన్స్, మార్షల్ ఆర్ట్స్ రెండూ తెలిసిన అమ్మాయి కావాలని ఇండియా మొత్తం వెతికితే ఒక్క అమ్మాయి దొరికింది. తనే అనంతిక. ఈ చిత్రంలో ఆమె అద్భుతంగా పర్‌ఫార్మ్ చేసింది' అన్నారు. ఈ సినిమాలో తాను శుద్ధి అయోధ్య అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, కథలోని భావోద్వేగాలు ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతాయని కథానాయిక అనంతిక పేర్కొంది. హృదయాన్ని స్పృశించే భావోద్వేగాలు కలబోసిన చిత్రమిదని నిర్మాత నవీన్ యెర్నేని తెలిపారు.

## ఏపీలో 'కుబేర' టికెట్ ధరల పెంపు .. తెలంగాణలో యథాతథం


నాగార్జున , ధనుష్ , రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' . శేఖర్ కమ్ముల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.75 (జీఎస్టీ అదనం) వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీ నుంచి 10 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి.



## సితారే జమీన్ పర్ రిలీజ్.. కొత్త రూల్స్ పెట్టిన ఆమిర్!

ప్రయోగాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ ఆయన నటించిన 'సితార జమీన్ పర్' జూన్ 20న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆమిర్ కొన్ని కొత్త రూల్స్ పెట్టారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటినుంచి ఆమిర్ వరుస ఇంటర్వ్యూలు, పాడ్‌కాస్ట్‌లు ఇస్తూ ఆసక్తిని రెట్టింపు చేశారు. ఇప్పుడు ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

'సితారే జమీన్ పర్'ను ఉదయం 9 గంటల కన్నా ముందు ప్రదర్శించకూడదు. తెల్లవారుజామున 4 గంటల షోలను ప్రదర్శించొద్దని ఆమిర్ చెప్పినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని థియేటర్‌లకు ఈ నిబంధనను పంపినట్లు సమాచారం. టికెట్ ధరలు కూడా అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన సూచించినట్లు సమాచారం. వారాంతంలో మాత్రమే ధరలు పెంచుకోవాలని చెప్పినట్లు తెలుస్తోంది. అది కూడా అందరికీ అందుబాటు ధరల్లోనే ఉండాలని చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్‌లు రోజంతా సితారే జమీన్‌పర్‌ను మాత్రమే ప్రదర్శించాలని వేరే సినిమాను ప్రదర్శించకూడదని ఆమిర్ చెప్పినట్లు సమాచారం.



ఇక ఈ సినిమాను ఓటీటీలో విడుదల చేయకూడదని ఈ హీరో భావించినట్లు ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఓ భారీ ఆఫర్‌ను కూడా తిరస్కరించినట్లు తెలుస్తోంది. 'సితారే జమీన్ పర్' హక్కులు సొంతం చేసుకోవడం కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఆసక్తి కనబరిచిందట. సుమారు రూ.120 కోట్ల డీల్‌తో ముందుకురాగా.. ఆమిర్‌ఖాన్ మాత్రం దానికి సుముఖత వ్యక్తం చేయలేదని టాక్. దీన్ని ఎనిమిది వారాల తర్వాత తన యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులోకి తీసుకురావాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com